క్లుప్తంగా

16న జాతీయ లోక్ అదాలత్



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస కల్యాణ్

సిద్దవటం : జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారం చేసుకోవచ్చునని సిద్దవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. సిద్దవటం కోర్టులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న సిద్దవటం కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుపనున్నట్లు పేర్కొన్నారు. కావున కోర్టులో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను సత్వరమే పరిష్కారం కోసం కక్షిదారులు లాయర్లను సంప్రదించి రాజీ అయ్యేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు



ర్యాగింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సుభాష్

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని చక్రంపేట నల్లపరెడ్డిపల్లి హైస్కూల్ విద్యార్థులకు ఎస్‌ఐ సుభాష్ చంద్రబోస్ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూనియర్‌లు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏది లేదని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత శిఖరాలు అరోహిస్తారని సూచించారు. బాల్య వివాహాలు చేస్తుంటే తమకు సమాచారం అందించాలని చెప్పారు.

రైలు ఢీకొని గోవు మృతి



ప్రమాదంలో మృతి చెందిన గోవు

రాజంపేట రూరల్ : పట్టణంలోని రైల్వే ట్రాక్‌ను పట్టణం వైపు నుంచి అవతలి వైపునకు దాటుకునే సమయంలో రైలు ఢీ కొని బుధవారం గోవు మృతి చెందిన సంఘటన పలువురు గో ప్రియులను కలిచి వేసింది. గతంలో ఇక్కడ ఇదే తరహాలో మూడు గోవులు రైలు ఢీ కొని మృతి చెందాయి. ట్రాక్ వద్ద రక్షణ వలయం లేకపోవడంతో మూగజీవాలు ట్రాక్ మీదకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. రైల్వే అధికారులు ఇక్కడ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని గో సంరక్షణ సేవా సమితి ప్రతినిధులు కోరుతున్నారు.

ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని కేసీ అగ్రహారంలో బుధవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రెడ్డివారిపల్లి, ఓబనపల్లి, కేసీ అగ్రహారం తదితర గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రతి పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని వారు పేర్కొన్నారు. స్వేచ్ఛగా, శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్‌ఐ డాక్టర్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు



నిత్యపూజ స్వామి కోన వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

సిద్దవటం : లంకమల్ల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను బుధవారం తొలగించినట్టు ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మహాశివరాత్రి సందర్భంగా శ్రీ నిత్యపూజ స్వామిని దర్శించుకున్న భక్తులకు పంచలింగాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులను దృష్టిలో ఉంచుకొని పంచ లింగా స్వామి ఆవరణలో, శ్రీనిత్య పూజ స్వామి దేవస్థానం ఆవరణలో భక్తులు పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, వాటర్ ప్యాకెట్లు తదితర వ్యర్థాలను అటవీ శాఖ పర్యవేక్షణలో ప్రధాన రహదారుల్లో, వంకల్లో, కోనేరు, నీటి గుండాల వద్ద కూలీలతో తొలగించి శుభ్రం చేయించామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండారెడ్డి, ఆలయ ఉద్యోగి చంద్ర, అటవీశాఖ ఉద్యోగులు, కూలీలు పాల్గొన్నారు.

ప్రతి గడపనా ఆత్మీయ స్వాగతాలు

- రాజకీయాల్లో విలువల్లేని వ్యక్తి చంద్రబాబు
- ముక్కావారిపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వానికి అనూహ్య స్పందన
- పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల, నాయకులు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు

ఓబులవారిపల్లె : ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఒంటరిగా పోటీ చేయలేకే జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకొన్నాడని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. బుధవారం ముక్కావారిపల్లె సచివాయం పరిధిలోని గ్రామాలలో కొరముట్ల నాయకులతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కొరముట్లకు ఆయా గ్రామాల ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వార ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించి, సంక్షేమ బావుటాను అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఒంటరిగా పోటీ చేసి గెలిచిన సందర్భం టీడీపీకి ఎప్పుడూ లేదన్నారు. 2019లో అసెంబ్లీ వేదికగా 2014లో బీజేపీతో పొత్తు లేకపోయింటే మరో పది స్థానాలు ఎక్కువ గెలిచేవారమన్న చంద్రబాబు వ్యాఖ్యలను గుర్తు చేస్తూ.. ఇప్పుడు అదే బీజేపీతో పొత్తు కోసం ఢిల్లీలో ఎందుకు జాగారాలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. రాజకీయాల్లో విలువలు, నీతి, సిద్ధాంతలు లేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. టీడీపీ చేస్తున్న రాజకీయ ఎత్తులకు ఈ ఎన్నికల్లో ప్రజలే చిత్తు చేస్తారన్నారు. ఎంత మంది కలసి వచ్చిన వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ రాజ్యం ఒక్క వైఎస్సార్‌సీపీకే సాధ్యమని స్పష్టం చేశారు. ఏపీ టీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమానికి ముక్కావారిపల్లెలో అనూహ్య స్పందన లభించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పింఛన్ కోసం పడిగాపులు పడేవారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాలతోపాటు ప్రభుత్వ సేవలను ఇంటి వద్దనే అందిస్తున్నట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కొరముట్లను, ఎంపీగా మిథున్‌రెడ్డిలను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామస్తులు నాయకులను మేళతాళలు, పూల వర్షం నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు నాయకులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌డీసీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, డీఏఏబీ చైర్మన్ సుకుమార్‌రెడ్డి, డాక్టర్ అఖిల్, అక్కిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, టి.భరత్‌కుమార్‌రెడ్డి, జి.సుధాకర్‌రాజు, జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, బాలిరెడ్డి, ముక్కా వెంకటసుబ్బారెడ్డి, ముక్కా శ్రీకాంత్‌రెడ్డి, వి.చెంగల్‌రెడ్డి, ముక్కా సుబ్రమణ్యంరెడ్డి, కె. వెంకట్‌రెడ్డి, కె.చెంగల్‌రెడ్డి, ఎం .నారాయణరెడ్డి, ఎం సుబ్బారెడ్డి, పి.రామసుబ్బారెడ్డి, మారె సుకుమార్, పి.ఈశ్వర్‌రెడ్డి, కొమ్మూరు నారాయణరెడ్డి, కొమ్మూరు శకంర్‌రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, టి.శివారెడ్డి, ఎస్‌పీ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ విజయ్‌కుమార్, సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, పోలి పాపిరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, ఉప సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, ముక్కా రూపేష్‌కుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు జెడ్పీటీసీ రత్నమ్మ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

చిట్వేలి : ఇష్టంగా చదివితే ఉజ్వల భవిష్యత్తు విద్యార్థుల సొంతమని మానవత సభ్యులు సూచించారు. బుధవారం చిట్వేలి మానవత శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కె.కందులవారిపల్లి కస్తూర్బా పాఠశాల, వెంకటరాజుపల్లి, నాగవరం హైస్కూల్, మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 288 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం మానవత సభ్యులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక విద్యార్థి మంచి మార్కులు పొంది మండలానికి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి మునిరావు, డైరెక్టర్ బోర్డు అధ్యక్షులు తిరుమల విశ్వనాథం, సలహాదారులు ఉమామహేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, జానీ, సుదీర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్‌వీ మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితేనే ఉజ్వల భవిష్యత్



వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఎంఈఓ శంకరయ్య

సిద్దవటం : విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివితే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ శంకరయ్య తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. పరీక్షలకు శ్రద్ధతో చదవాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును పది పరీక్షల మార్కులు నిర్ణయిస్తాయని, ఎక్కువ మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఎంఈఓ శంకరయ్య విద్యార్థులకు పరీక్షల మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వై.మునిస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణంతో పట్టణానికి శోభ

పలు అభివృద్ధి పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేతలు

రాయచోటి అర్బన్ : రాయచోటి పట్టణ అభివృద్ధి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులోని ఆవులవాండ్లపల్లెలో రూ.25 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, తాగునీటి పైపులైన్ ప్రారంభోత్సవాలలో ఆయన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, కో–ఆప్షన్ సభ్యుడు అయ్యవారురెడ్డి, ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 10, 11 మాసాలలో పట్టణంలో గడప గడపకూ మన ప్రభుత్వం, మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ. 20 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సుందరమైన రహదారుల నిర్మాణంతో పట్టణానికి మరింత శోభ వచ్చిందన్నారు.

ఆవులవాండ్లపల్లెలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అభివృద్ధికి పట్టం కట్టాలని వైఎస్‌ఆర్‌సీపీకి మరోమారు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు సుగవాసి శ్యామ్, ఫయాజ్ అహమ్మద్, రత్నశేఖర్‌రెడ్డి, జానం రవీంద్ర, రియాజ్, నేలపాటి వెంకటేష్, అలీనవాజ్, రియాజుర్ రహిమాన్, జీఎండి ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

గాలివీడు : మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో బుధవారం జరిగిన పప్పిరెడ్డి ధర్మారెడ్డి దశ దిన కర్మకాండకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి హాజరై ధర్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ చంద్రప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ హరినాథరెడ్డి, ఉప సర్పంచ్ మన్సూర్, మహదేవరెడ్డి, సుబ్బారెడ్డి, నాగభూషన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంకటరమణ, నారాయణ, వలి, ఖలందర్ బాషా శ్రద్ధాంజలి ఘటించారు.

కొండంత అండగా సీఎం సహాయ నిధి

రాయచోటి : బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలబడుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటిలోని వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నియోజకవర్గంలో 9 మంది లబ్ధిదారులకు రూ.8.10 లక్షలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన వారికి ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్ నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ సహకారాన్ని మరువలేమని చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మీసాల ఆంజనేయులు, కృష్ణయ్య, రమణ పాల్గొన్నారు.

తెలుగుజాతి విలువైన రత్నం మొల్లమాంబ

కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అర్బన్: కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : తెలుగుజాతి విలువైన రత్నం మహా కవయిత్రి మొల్ల అని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని బంగ్లా సమీపంలో శాలివాహన, కుమ్మర సేవా సంఘం అధ్యక్షుడు నాగేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహా కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని తెలుగు భాషలో రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని పేర్కొన్నారు. పట్టణం నడిబొడ్డులో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు అభినందనీయమన్నారు. మొల్లమాంబ 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అని, మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయమైనదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కుమ్మర, శాలివాహన సంఘం వారు సత్కరించారు. కార్యక్రమంలో రామాపురం జెడ్పీటీసీ వెంకటరమణ, బీసీ నేత పల్లపు రమేష్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు నరసింహారెడ్డి, జానం రవీంద్ర యాదవ్, గువ్వల బుజ్జిబాబు, జాఫర్ అలీఖాన్, రేఖం నారాయణ, శాలివాహన సంఘం ప్రధాన కార్యదర్శి బాబు, ఉపాధ్యక్షుడు సుధాకర్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, సుబ్బయ్య, వీరభద్రయ్య, కమిటీ సభ్యులు జనార్ధన్, వెంకటరమణ, అమర, సంయుక్త కార్యదర్శి బండల సుబ్బయ్య పాల్గొన్నారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో..

సిద్దవటం : మండలంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో బుధవారం కవయిత్రి మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించామని కమాండెంట్ రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరు ముగ్ధులయ్యేలా చేసిన కవయిత్రి మొల్ల, ఆమె రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ఎంతో ప్రసిద్ధి చెందినదన్నారు. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రి కూడా ఆమెనని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ వి.జయప్రసాద్, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, ఏఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలందరికీ ఆదర్శం మొల్ల

నందలూరు(రాజంపేట) : కలలకు కాణాచి అయిన కడప జిల్లాలో కవయిత్రి మొల్లమాంబ జన్మించడం జిల్లాకే గర్వకారణం. ఆమె మహిళలందరికీ ఆదర్శనీయమని సీనియర్ రైల్వే మెడికల్ ఆఫీసర్ లయన్ బచ్చు జయభాస్కర్ రావు తెలియజేశారు. తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా బుధవారం నందలూరు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల రచించిన మొల్ల రామాయణం పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తులు కవయిత్రి ఆమె సాధించిన విజయాలను కొనియాడారు. అనంతరం మొల్ల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, కొత్తపల్లి రాజాచారి, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, ట్రెజరర్ గాడి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే సంక్షేమం



ఎన్నికల ప్రచారంలో నాయకులు

గాలివీడు : మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండల పరిధిలోని అరవీడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ గెలిస్తేనే రాష్ట్రంలో సంక్షేమం పథకాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలను తీసుకొచ్చారని, సంక్షేమాన్ని ప్రతి గడపకు అందించిన వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచ్ నారాయణమ్మ, బూత్ కన్వీనర్ శంకర్‌రెడ్డి, మండల వ్యవసాయ మండలి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రెడ్డమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, కోఆప్షన్ మెంబర్ నిజాం వలి, ఖాదర్‌వలి, విష్ణువర్ధన్, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జయపాల్, కృష్ణంరాజు, నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి



మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ మోహన్‌రావు

రాజంపేట టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, రాజంపేట ఆర్డీఓ టి.మోహన్‌రావు తెలిపారు. పట్టణంలోని మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ విలేకరులతో మాట్లాడారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ మార్గాల ద్వారా ఓటర్లలో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. డివిజన్ వ్యాప్తంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వినియోగించుకునే విధంగా ట్రై సైకిళ్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు సెలవు ఉంటుందని అందువల్ల ప్రతి ఓటరు ఓటు వేయాలని సూచించారు. విద్యావంతులు తమ ప్రాంతంలోని నిరక్షరాసులను చైతన్యవంతం చేసి వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, తహసీల్దార్ ఇన్బనాథన్, నోడల్ ఆఫీసర్ డి.శ్రీనివాసులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

కుడుమలూరులో పోలీసుల పల్లెనిద్ర



ప్రజలకు సూచనలు చేస్తున్న సీఐ పురుషోత్తం రాజు

ఒంటిమిట్ట : ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ఒంటిమిట్ట సీఐ ఆర్.పురుషోత్తం రాజు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కుడుమలూరు గ్రామంలో ఆయన సిబ్బందితో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీస్తున్నందున అత్యంత క్లిష్టమైనటువంటి గ్రామాలలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిపేందుకు పోలీస్ శాఖ సహకరించాలని తెలియజేశారు.